అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :51 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 13-04-2024 | పేజీలు:4 వెల: 2.00

తాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోళ్లు పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్ : తాగునీటి సరఫరాధాన్యం కొనుగోళ్లపై సీఎం రేవంత్ రెడ్డిమధ్యాహ్నం 2 గంటలకు డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమీక్షించనున్నారు . ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వడ్లకు కనీస మద్దతు ధర, రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై సమావేశంలో చర్చిస్తారు. అలాగే వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీఎం అధికారులతో చర్చిస్తారు.

జమ్ము కశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదా : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

జమ్ము కశ్మీర్ కు రాష్ట్ర హోదాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రాష్ట్రానికి త్వరలోనే రాష్ట్ర హోదా (దక్కుతుందని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలు (కూడా త్వరలోనే జరుగుతాయని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శు క్రవారం ఉదంపూర్ లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. తాను ఎప్పుడూ భవిష్యత్‌ని దృష్టిలో పెట్టుకునే ముందు చూపుతోనే ఆలోచిస్తానని స్పష్టం చేశారు. జమ్ము కశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదా కల్పిస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. 'మోదీ ఎప్పుడైనా ముందుచూపుతోనే ఆలోచిస్తాడు. ఇప్పటి వరకూ జమ్ముకశ్మీర్‌లో వచ్చిన మార్పులు కేవలం ట్రైలర్ మాత్రమే. జమ్ము కశ్మీర్‌ను అద్భుత రాష్ట్రంగా మలిచే పనిలో బిజీగా ఉన్నాను. రానున్న రోజుల్లో అందమైన సినిమాని చూపిస్తాం. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయం ఎంతో దూరంలో లేదు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కూడా దక్కుతుంది. ఎమ్మెల్యేలు, మంత్రులతో ఇక్కడి ప్రజలు ముఖాముఖి మాట్లాడొచ్చు. మీ సమస్యలను వారితో పంచుకోవచ్చు' అంటూ మోదీ చెప్పుకొచ్చారు.

వారు ఓట్ల కోసం ప్రజల ముందు వాలే వలస పక్షులు :

కాషాయ నేతలపై దీదీ ఫైర్

పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బెంగాల్‌లోని కూచ్‌బెహర్‌లో శుక్రవారం జరిగిన ర్యాలీలో బీజేపీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. ఎన్నికలు వచ్చిన వెంటనే కొందరు నేతలు ఓట్ల కోసం ప్రజల ముందు వాలిపోతారని, ఎన్నికల తర్వాత ఏ ఒక్కరూ కనిపించరని, ఎలాంటి పనులూ చేయరని దీదీ అన్నారు. %తాము ఎలాంటి ఆరోపణలు, అవినీతి మరకలు లేని అభ్యర్థిని బరిలో నిలిపితే కాషాయ పార్టీ అభ్యర్థి రాక్షసుడని, ఆయనపై ఎన్నో కేసులున్నాయని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి బాగోతాలపై తన వద్ద అన్ని రికార్డులు ఉన్నాయని, వాటిని బయటపెట్టగలనని మమతా బెనర్జీ అన్నారు. బెంగాల్ అభివృద్ధికి కట్టుబడిన తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బెంగాల్‌లో భద్రత లేదని కాషాయ నేతలు ప్రచారం చేస్తున్నారని, మరి రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ సురక్షితమా అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. అసలు వాళ్లేం అభివృద్ధి చేశారని తాను వారిని నిలదీస్తున్నానన్నారు. జల్పాయిగురిలో ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించిందని, వారికి కేంద్ర ప్రభుత్వం ఏం సాయం చేసిందని దీదీ ప్రశ్నించారు.

ఫూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది కేసీఆర్ మాత్రమే : కేటీఆర్

రంగారెడ్డి : దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. %విద్యుతోనే వికాసం వస్తుంది. వికాసం నుంచి ప్రగతి వస్తుంది. ప్రగతి నుంచి సమాజంలో సమానత్వం వస్తుందని ఫూలే చెప్పారు. ఆ విధంగా అంబేద్కర్, ఫూలే మాటలను ఆచరణలో అమలు చేసింది కేసీఆర్ అని ఘంటా పథంగా చెప్పొచ్చు. 1008 గురుకుల పాఠశాలలను కేసీఆర్ స్థాపించారు. గురుకులాల్లో ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు లక్షా 20 వేల చొప్పున ఖర్చు పెట్టి చదివించారు. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దారు. విద్య మాత్రమే కాదు.. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు. రూ. 11 వేల కోట్లతో గొర్రెల పెంపకం అమలు చేశారు. మత్స్యకారులకు రూ. 30 వేల కోట్లతో మత్స్య సంపద సృష్టించారు. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర లాంటి మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు. చేతి వృత్తులకు, కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలబడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ బీసీలకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. ఇలా 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించడం కేసీఆర్ వల్లే సాధ్యమైంది. ఫూలే జయంతి రాగానే దండేసి దండం పెట్టుడు వేరు. కానీ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చేతల్లో చేసి చూపించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు, దళిత బంధు అమలు చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కొక్క దళిత విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదువుకునేందుకు అండగా నిలబడ్డారు. ఈ దేశంలో దళితులకు ఇలా ఇంత వరకు ఎవరూ చేయలేదు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నారు కేసీఆర్. మనందరం కలిసికట్టుగా క్యామ లైష్‌ను గెలిపిద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

నిలువునా మోస పోతాం

సిద్దిపేట : రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. మనం పదేళ్లు పాలించినం..వాళ్లు వచ్చి నాలుగు నెలలు కాలేదు. ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత పెరిగింది. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయితదని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలపై శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో సిద్దిపేట పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. %ఈ సమావేశంలో హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో సగం కట్టిన వెటర్నరీ కాలేజీని రద్దు చేసి సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తరలించుకు పోయాడని ఆరోపించారు.వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారు. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదు, పని లేదని విమర్శించారు. బీజేపీ పేదలకు, తెలంగాణకు వ్యతిరేక పార్టీ.

బీఆర్ఎస్‌ను ఖతం చేయాలనే కుట్ర..

సిలేరును లాక్కుని మనకు అన్యాయం చేసిన పార్టీ అని గుర్తు చేశారు. పదేళ్లలోబీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురదజచ లిండ్లు.. ఇప్పుడు మోదీని బడేమియా అంటుంటున్నడని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగా ణలో బీఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీని ఓడించే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని ముస్లిం సోదరులు గుర్తించాలి. ఇచ్చిన హామీలు తప్పిన కాంగ్రెస్ మెడలు వంచాలంటే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు.

తిరుచిరాపల్లిలో కూరగాయలు అమ్మిన అన్నాడీఎంకే అభ్యర్థి..

దేశంలో లోక్‌సభ ఎన్నికల కోలాహలం కొనసాగుతున్నది. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ మొదలు.. జూన్ 1న తుది విడత పోలింగ్ వరకు మొత్తం ఏడు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే తొలి, రెండో విడత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్‌ల ప్రక్రియ ముగిసింది. గురువారం నుంచి మూడో విడత నామినేషన్‌ల ప్రక్రియ షురువైంది. ఈ క్రమంలో తొలి రెండు విడతల ఎన్నికల్లో పోటీపడుతున్న అభ్యర్థులు ప్రచారం జోరు పెంచారు.

%తిరుచ్చి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని తిరుచిరాపల్లిలో ప్రతిపక్ష అన్నాడీఎంకే అభ్యర్థి పీ కరుప్పయ్య ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుచిరాపల్లిలోని ఓ మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకునే వ్యాపారులను కలిశారు. ఈ ఎన్నికల్లో తనకే ఓటు వేయాలని వారిని కోరారు. అనంతరం ఓ తోపుడు బండి దగ్గర ఆయన కూరగాయలు, ఆకూకూరలు అమ్మారు. కరుప్పయ్య కూరగాయలు అమ్మిన దృశ్యాలు కింది వీడియోలో ఉన్నాయి.

ఆ కేసులు కేవలం 3 శాతం మాత్రమే: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ప్రత్యర్థులను టార్గెట్ చేసేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ వాడుకుంటోందని విపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలకు ఇవాళ ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు. కేవలం మూడు శాతం ఈడీ కేసులు మాత్రమే రాజకీయ నాయకులతో సంబంధం ఉన్నట్లు ఆయన తెలిపారు. హిందుస్థాన్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. మీకో నిజం చెబుతానని, దాని గురించి ఎవరికీ తెలియదని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తున్న అవినీతి కేసుల్లో, కేవలం మూడు శాతం కేసులు మాత్రమే రాజకీయాలతో లింకు ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. మిగితా 97 శాతం కేసులు అధికారులు, క్రిమినల్స్‌కు సంబంధం ఉన్నట్లు ఆయన చెప్పారు. గత పదేళ్లుగా తమ ప్రభుత్వం అవినీతి నిర్మూలనకే పనిచేసిందని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ అవినీతిని అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

రేవంత్ రెడ్డి మైక్ వీరుడు.. కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు

రంగారెడ్డి : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మైక్ వీరుడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మైక్ పట్టుకుంటే ఆయనకు పూనకం వచ్చి.. ఏది పడితే అది మాట్లాడుతాడు అని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్, బీజేపోళ్లకు భయపడే పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డి మైక్ వీరుడు. మైకు పట్టుకుంటే ఆయనకు పూనకం వస్తుంది. ఏది పడితే అది మాట్లాడుతాడు. ఇప్పుడిప్పుడే ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠం చూపెట్టారు కాంగ్రెసోళ్లు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అన్నాడు. ఇవాళ రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ పరిస్థితి ఏమైంది..? రియల్ ఎస్టేట్ పడిపోవడానికి కారణం ప్రభుత్వానికి తెలివి అవగాహన లేకపోవడమే. ఇక్కడ ఫార్మా సిటీ పెట్టాలని రైతులకు మంచి పరిహారం ఇచ్చి భూసేకరణ చేశాం. అనుమతులు కూడా తెచ్చాం. ఆ కంపెనీలకు జాగ ఇచ్చి లక్షల మందికి కొలువులు తెచ్చే ఫార్మా సిటీని నడుపుకునే తెలివి లేని సన్నాసులు కాంగ్రెస్ నాయకులు. కంపెనీలు, ఫ్యాక్టరీలు, యూనివర్సిటీలు, కాలేజీలు వస్తే రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుంది. ఫాక్స్‌కాన్ తెప్పించాం.. మే నెలలో ప్రారంభం కావాల్సిన ప్రాజెక్టు. కానీ ఇప్పటికీ ప్రారంభం కాలేదు అని కేటీఆర్ తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల తర్వాత అన్ని వథకాలకు మంగళం..

పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలకు రేవంత్ రెడ్డి మంగళం పాడుతారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ వంద రోజుల్లో ఫ్రీ బస్సు ఒక్కటే స్టార్ట్ చేసిండు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఫ్రీ బస్సుకు మంగళం పాడుతాడు. ఈ పథకం వల్ల ఆర్టీసీకి రూ. 1400 కోట్ల నష్టం వచ్చింది. తులం బంగారం అనగానే మహిళలు సెంటిమెంట్‌కు పడిపోయి ఓట్లు వేశారు. కానీ తులం బంగారం ఇవ్వడం లేదు. ఈ విషయాలను వివరంగా చెప్పాలి అని కేటీఆర్ సూచించారు.

అర్చకుల వేషధారణలో పోలీసులు.. ఖండించిన అఖిలేష్ యాదవ్

లక్నో: ఉత్తర్‌ప్రదేశ్ వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో విధులు నిర్వహించే పోలీసులు అర్చకుల వేషధారణలో కనిపించారు. పురుష పోలీసులు ధోతీ కుర్తా, మహిళా పోలీసులు సల్వార్ కుర్తా ధరించారు. అయితే సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ దీనిని ఖండించారు. పోలీసులు తమ యూనిఫాం కాకుండా ఇతర దుస్తులు ధరించడానికి అనుమతించడం భద్రతకు పెను ప్రమాదం కలిగిస్తుందని హెచ్చరించారు. పోలీసులు పూజారుల వేషం వేయడం ఏ 'పోలీస్ మాన్యువల్' ప్రకారం సరైనది? మోసగాళ్లు దీన్ని సద్వినియోగం చేసుకుని అమాయక ప్రజలను మోసగిస్తే ఏం చేస్తారు? యూపీ ప్రభుత్వం, పాలనా యంత్రాంగం ఏం సమాధానం చెబుతుంది? అని ప్రశ్నించారు. ఇలాంటి ఆదేశాలు ఇచ్చే వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పూజారుల వేషధారణలో ఉన్న పోలీసుల వీడియో క్లిప్‌ను షేర్ చేశారు. %కాగా, వారణాసి పోలీస్ కమిషనర్ మోహిత్ అగర్వాల్ ఈ చర్యను సమర్థించారు. ఇతర ప్రాంతాల్లో కంటే ఆలయాల్లో పోలీసుల విధులు వేరుగా ఉంటాయని తెలిపారు. భారీ భక్తుల రద్దీని నియంత్రించాల్సి ఉంటుందని చెప్పారు. భక్తులను పోలీసులు నెడితే వారు మరోలా భావిస్తారని, అదే పని పూజారులు చేస్తే సానుకూలంగా స్వీకరిస్తారని అన్నారు. అందుకే భక్తుల శ్రేయస్సు, అశాంతి, ఆందోళనలను నివారించేందుకు పోలీసులను అర్చకుల వేషధారణలో మోహరించినట్లు వెల్లడించారు.

ముంబై విమానాశ్రయంలో 7.94 కేజీల బంగారం సీజ్

ముంబై: ముంబై విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు సుమారు 7.94 కేజీల బంగారాన్ని సీజ్(చేశారు. ఏప్రిల్ 8 నుంచి 10వ తేదీ మధ్య ఈ గోల్డ్‌ను పట్టుకున్నారు. సీజ్ చేసిన బంగారం ధర సుమారు 4.69 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. బంగారాన్ని వేర్వేరు రూపాల్లో స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. వ్యాక్స్, రోడియం ప్లేట్ వైర్లు, బకల్, వాషర్ షేప్ రింగులు, క్రూడ్ జ్వలరీ రూపంలో బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు ప్రయాణికుల్ని అరెస్టు చేశారు. అబుదాబి నుంచి బ్యాంగ్‌కాక్ వెళ్తున్న ఇద్దరు విదేశీయుల్ని ట్రాన్సిట్‌లో పట్టుకున్నారు. వారి వద్ద 24 క్యారెట్ల గోల్డ్‌ను వ్యాక్స్ రూపంలో స్వాధీనం చేసుకున్నారు. సుమారు 3.46 కేజీల గోల్డ్‌ను వాళ్లు అండర్ గార్మెంట్స్‌లో తీసుకువెళ్తున్నట్లు పసికట్టారు. కొలంబో నుంచి ముంబై వెళ్తున్న మరో విదేశీయుడి నుంచి క్రూడ్ గోల్డ్ జ్వలరీని స్వాధీనం చేసుకున్నారు. అతని వద్ద 307 గ్రాముల బంగారాన్ని పట్టుకున్నారు.

మంత్రి శ్రీధర్ బాబు ఇలాకాలో నీళ్లు లేక జనం విలవిల.. ఖాళీ బిందెలతో మహిళల నిరసన

హైదరాబాద్ : కాంగ్రెస్ వచ్చింది కరువును తెచ్చింది అనే మాట రాష్ట్రంలో రోజు ఏదో ఒక చోట నిరూపిత మవుతూనే ఉంది. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సాగు, తాగు నీళ్ల కోసం అరిగోస పడుతున్నారు. తాజాగా మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలో పది రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. %భూపాలపల్లి -- కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ ఎస్సీ కాలనీ మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పది రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి ట్యాంకర్లతో నైనా తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

మంచు కరగడంతో రష్యాలో వరదలు.. వందేళ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగిన నీటి మట్టాలు

గత కొన్ని రోజులుగా రష్యా ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వేగంగా కరుగుతున్న మంచు యూరప్‌లోని అతిపెద్ద నదుల్లో కొన్నింటిని ముంచెత్తింది దీంతో ఉరల్ పర్వతాల్లో రికార్డు స్థాయిలో నీటి స్థాయిలు పెరిగాయి. వరద ప్రవాహానికి పలు డ్యాములు కొట్టుకుపోయి ఆ నీరంతా నివాస ప్రాంతాల్లోకి పోటెత్తుతోంది. దీంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు.

ఏఐ మానవ మేధను అధిగమించలేదు : ఏఐ గాడ్‌ఫాదర్ వెల్లడి

ఓపెన్‌ఏఐ ఎప్పుడైతే ఇంటరాక్టివ్ జనరేటివ్ ఏఐ టూల్ చాట్‌జీపీటీని లాంఛ్ చేసిందో అప్పటినుంచి ఏఐ టెక్ పరిశ్రమలో హాట్ డిబేట్‌గా మారింది. మానవాళిపై ఏఐ ప్రభావం, లేటెస్ట్ టెక్నాలజీతో కొలువుల కోత నుంచి ఈ టెక్నాలజీ పని విధానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే అంశాలపై టెక్ దిగ్గజాల నుంచి పరిశ్రమ నిపుణుల వరకూ చర్చ సాగిస్తున్నారు. ఇక మరో ఐదేండ్లలో ఏఐ మానవ మేధస్సును అధిగమిస్తుందని ఎక్స్ బాస్ ఎలన్ మస్క్ అంచనా వేశారు. వచ్చే ఏడాది నుంచే మానవుడి కంటే ఏఐ తెలివిగా వ్యవహరించడం ప్రారంభిస్తుందని మస్క్ ఇటీవల ట్వీట్ చేశారు. అయితే మస్క్ అభిప్రాయంతో మెటా చీఫ్ ఏఐ సైంటిస్ట్, ఏఐ వరల్డ్ గాడ్‌ఫాదర్స్‌లో ఒకరైన యాన్ లికున్ విభేదించారు. ఏఐ మానవుల కంటే తెలివిమీరబోదని అన్నారు.లండన్‌లో జరిగిన ఓ ఈవెంట్ వేదికగా లికున్ మాట్లాడుతూ ప్రస్తుత ఏఐ సిస్టమ్స్ మనుషుల మాదిరి ఇంటెలిజెంట్ కాదని, సమీప భవిష్యత్‌లోనూ ఇవి మానవ మేధను అధిగమించలేవని స్పష్టం చేశారు. హేతుబద్ధత, ప్రణాళిక, జ్ఞాపకశక్తి, భౌతిక ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం అనే నాలుగు మానవ మేధ కీలక స్వభావాలని లికున్ వివరించారు. ఈ విషయంలో ప్రస్తుత ఏఐ వ్యవస్థలు మానవ మేధను అందుకోలేవన్నారు.

ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించేందుకు బీజేపీ ప్రయత్నం : ఢిల్లీ మంత్రి అతిశీ

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆప్ కన్వీనర్, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌తో దేశరాజధానిలో రాజకీయాలు హీటెక్కాయి. తమ సుప్రిమోను తప్పుడు కేసులో, రాజకీయ కక్షతోనే బీజేపీ ప్రభుత్వం అరెస్ట్ చేయించిందని ఆప్ ఆరోపిస్తోంది. తాజాగా మరోసారి ఆప్ ప్రభుత్వం బీజేపీపై నిప్పులు చెరిగింది. రాజధానిలో రాష్ట్రపతి పాలన విధించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆప్ మంత్రి అతిశీ తాజాగా ఆరోపించారు. అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు రాజకీయ కుట్ర జరుగుతోందని విశ్వసనీయ వర్గాల ద్వారా తమకు తెలిసిందని చెప్పారు. శుక్రవారం ఉదయం మీడియా సమావేశంలో అతిశీ మాట్లాడుతూ.. 'ఎలాంటి ఆధారాలూ లేకుండా సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను తప్పుడు కేసులో అరెస్ట్ చేశారు. ఢిల్లీలో ప్రజల ద్వారా ఎన్నికైన ప్రభుత్వాన్ని (%ణవశ్రీష్ట్రఱ స్త్రశీజవతీఅఎవత్%) కూలదోసేందుకు కుట్ర జరుగుతోంది. ఈ కుట్రలో కేజ్రీవాల్ అరెస్ట్ ఓ భాగం. గతంలో జరిగిన కొన్ని పరిణామాలను చూస్తే బాగా ఆలోచించి కుట్ర చేసినట్టు స్పష్టంగా అర్థమవుతోంది' అని మంత్రి అతిశీ పేర్కొన్నారు. కేజ్రీవాల్ ప్రైవేట్ సెక్రటరీని తొలగిచడం కూడా కుట్రలో భాగమేనని ఆమె ఆరోపించారు.ఢిల్లీలో గత కొన్ని రోజులుగా అధికార నియామకాలను చేపట్టడం లేదని అతిశీ తెలిపారు. వివిధ శాఖల్లో ఖాళీలు ఉన్నప్పటికీ ఢిల్లీలో సీనియర్ ఐఏఎస్ అధికారుల పోస్టింగ్‌లు కొన్ని నెలలుగా నిలిచిపోయాయని చెప్పారు. ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచీ అధికారులు సమావేశాలకు కూడా హాజరుకావడం మానేశారని మంత్రి వెల్లడించారు.

కరుణించిన వరుణుడు.. అక్కడ 13 జిల్లాలో వర్షాలు..

దేశమంతటా భానుడు భగ్గుమంటున్నాడు. ఎండలు మండిపోతున్నాయి. ఏప్రిల్ నెల మొదట్లోనే పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటిపోయాయి. దాంతో జనం ఇళ్ల నుంచి కాలు బయటపెట్టాలంటేనే జంకుతున్నారు. అత్యవసర పనులుంటే తప్ప బయటికి రావడంలేదు. ఈ క్రమంలో తమిళనాడులో వరుణుడు కరుణించాడు. మండుతున్న ఎండల నుంచి అక్కడి ప్రజలకు ఉపశమనం కలిగించాడు.

%ఇవాళ తమిళనాడులోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి. మొత్తం రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. మరో 48 గంటలపాటు రాష్ట్రంలో వాతావరణం చల్లగానే ఉండే అవకాశం ఉందని చెన్నై వాతావరణ కేంద్రం తెలిపింది. రాజధాని చెన్నైలో కూడా రెండురోజులపాటు ఆకాశం మేఘావృతమై ఉంటుందని, పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలను దాటకపోవచ్చని అంచనా వేసింది.

నాగపట్టినం, మైలదుతురై, తిరువూర్, తంజావూరు, కన్నియకుమారి, తిరునల్వేలి, రామచంద్రపురం, పుదుకొట్టై, శివగంగై, అరియూర్, కడలూర్, తూత్తుకూడి, టెంకాసి ప్రాంతాల్లో ఇవాళ వర్షాలు కురిశాయి. తూత్తుకూడిలో వర్షం పడుతున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు..

మళ్లీ చిరుత పులి దాడి.. భయాందోళనలో ప్రజలు

బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రం సమీపంలో గురువారం రాత్రి మళ్లీ చిరుత పులి దూడపై దాడిచేసిన సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పర్వ అనే రైతు సమీపంలోని తన వ్యవసాయ పొలంలో పశువులను కట్టేసి ఇంటికెళ్లాడు.

%శుక్రవారం ఉదయం వెళ్లి చూడగా దూడపై చిరుత పులి దాడి చేసి చంపేసినట్లు తెలిపారు. చిరుత పులి దాడులు వరుసగా జరుగుతుండడంతో చుట్టుపక్కల తండావాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి చిరుత పులిని పట్టుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గిరిజనులు కోరుతున్నారు.

బైక్ చోరీకి గురైందని.. విద్యుత్ టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

బైక్ చోరీకి గురైందని.. విద్యుత్ టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో మద్యం మత్తులో విద్యుత్ టవర్‌ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే..బండ్లగూడకు చెందిన ఖదీర్ బైకు చోరీకి గురైందని గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు.

%న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో కిటికీకి తలబాదుకున్నాడు. పోలీసులు అతడిని సముదాయించి దవాఖానకు తీసుకెళ్లారు. అయితే హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. కుటుంబ సభ్యులు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు.

ఫేక్ ఐటీ దర్యాప్తు పేరుతో రిటైర్డ్ ఉద్యోగి నుంచి 69 లక్షలు చోరీ

బెంగుళూరు: బెంగుళూరుకు చెందిన ఓ వ్యక్తి దారుణంగా మోసపోయాడు. సైబర్ నేరానికి బాధితుడయ్యాడు. సైబర్ క్రిమినల్స్ వేసిన వలలో చిక్కుకున్న ఓ రిటైర్డ్ ఉద్యోగి తన అకౌంట్లలో ఉన్న 69 లక్షల డబ్బును పోగొట్టుకున్నాడు. ఢిల్లీకి చెందిన సీఐడీ, బ్యాంక్ అధికారులమంటూ చెబుతూ ఆ తర్వాత ఆదాయపన్ను దర్యాప్తు చేపట్టాలని ఓ బాధితుడిని మోసం చేశారు. %ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నామని కొందరు తొలుత బాధితుడికి ఫోన్ చేశారు. ఆ తర్వాత రాజస్థాన్ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డుకు చెందిన 1.45 లక్షల బాకీ ఉన్నట్లు చెప్పారు. దీంతో టెన్షన్‌కు గురైన బాధితుడు తనకు రాజస్థాన్‌లో ఎటువంటి అకౌంట్ లేదన్నాడు. ఎవరో తన పేరు మీద కార్డు తీసుకుని తప్పుగా వాడుతున్నట్లు సైబర్ క్రిమినల్స్ బెదిరించారు. క్రెడిట్ కార్డు కేసులో బయటకు రావాలంటూ 5 లక్షలు చెల్లించాలని బెదిరించారు. ఆ సమయంలో నిజానికి బాధితుడు యూరోప్ టూర్‌లో ఉన్నాడు. కానీ ఆ భయంతో బాధితుడు తొలుత 5 లక్షలు చెల్లించాడు.బాధితుడు లొంగిపోయినట్లు గ్రహించిన క్రిమినల్స్.. ఆదాయపన్ను దర్యాప్తు పేరుతో మళ్లీ బెదిరించారు. క్రిమినల్స్ మాయలో పడ్డ ఆ బాధితుడు వాళ్లకు సుమారు 69 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. మార్చి 6 నుంచి 17వ తేదీ వరకు ఏడు బ్యాంకు అకౌంట్లకు ఆ డబ్బును పంపాడు. ఏప్రిల్ 6వ తేదీన తనకు జరిగిన మోసం గురించి అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్టులోని పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఫెడ్‌ఎక్స్ కొరియర్ ఫ్రాడ్ తరహాలో ఈ స్కామ్ జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుతం రెండు అకౌంట్లలో ఉన్న సుమారు 4 లక్షల డబ్బును పోలీసులు ఫ్రీజ్ చేశారు.

హెచ్‌ఏఎల్‌కు 65వేల కోట్ల టెండర్ జారీ చేసిన రక్షణశాఖ

న్యూఢిల్లీ: హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థకు రక్షణశాఖ భారీ టెండర్‌ను జారీ చేసింది. సుమారు 97 ఎల్‌సీఏ మార్క్ 1ఏ ఫైటర్ విమానాల ఖరీదు కోసం .. దాదాపు 65 వేల కోట్ల ఖరీదైన టెండర్‌ను ఇచ్చింది. ఇది స్వదేశీ మిలిటరీ హార్డ్‌వేర్ కోసం ఇచ్చిన భారీ ఆర్డర్ కానున్నది. కొన్ని రోజుల క్రితం రక్షణ శాఖ.. హెచ్‌ఏఎల్‌కు ఈ టెండర్‌ను జారీ చేసింది. దీనిపై తన నిర్ణయాన్ని వెల్లడించేందుకు మూడు నెలల గడువు కూడా రక్షణ శాఖ ఇచ్చింది. %ఒకవేళ హెచ్‌ఏఎల్ సంస్థ ఆ ఆఫర్‌ను స్వీకరిస్తే, అప్పుడు భారతీయ వైమానిక దళంలో ఉన్న మిగ్-21, మిగ్-23, మిగ్-27 విమానాలను మార్చే అవకాశం ఉంటుంది. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థను బలోపేతం చేసేందుకు ప్రధాని మోదీ భారీ ఆర్డర్లు ఇస్తున్న విషయం తెలిసిందే. హెచ్‌ఏఎల్ తయారు చేసిన ఫైటర్ విమానంలో ఇటీవల ప్రధాని మోదీ కూడా విహరించిన విషయం తెలిసిందే.సుమారు 97 ఎల్‌సీఏ మార్క్ 1ఏ ఫైటర్ విమానాల ఖరీదుకు చెందిన నిర్ణయాన్ని వైమానిక దళ చీఫ్ వీఆర్ చౌదరీ ప్రకటించారు. స్పెయిన్ పర్యటనలో ఉన్నప్పుడు ఆయన ఆ ప్రకటన చేశారు. తేజస్ విమానానికి అడ్వాన్స్‌డ్ వర్షనే ఎల్‌సీఏ మార్క్ 1ఏ విమానం. ఎల్‌సీఏ మార్క్ 1ఏ విమానంలో అడ్వాన్స్‌డ్ ఏవియోనిక్స్, రేడార్లు ఉన్నాయి.

బంగ్లాపై గంజా సాగు.. బ్రిటన్ పౌరుడు అరెస్ట్

ఉత్తర గోవాలోని సొకారోలో నివాసం ఉంటున్నాడు. అతడు తన ఇంటిపై గంజాయి సాగుచేస్తున్నాడని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కి సమాచారం అందించారు. అతని ఇంటిపై దాడిచేసిన అధికారులు.. ఇతర మొక్కలతోపాటు పూల కుండీల్లో గంజాయి సాగుచేస్తున్నట్లు గుర్తించారు. 33 గంజాయి చెట్లు, 10 గ్రాముల గంజా, రూ.40 వేలు సీజ్ చేశారు. దీంతో కేసు నమోదుచేసి జేసన్‌ను అదుపులోకి తీసుకున్నారు. %కాగా, గతంలో కూడా ఎన్సీబీ అధికారులు అతడిని అరెస్టు చేశారు. 2022, నవంబర్ 28న అతనివద్ద 107 ఎక్స్‌టసీ ట్యాబ్లెట్లు, 40 గ్రాముల ఎండీఎంఏ పౌడర్, 55 గ్రాముల చరాస్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అతడు బెయిల్‌పై ఉన్నాడు.

ఏఐతో ఇక వారానికి మూడు పనిదినాలే.. : బిల్ గేట్స్ అంచనా

ఏఐతో ఉద్యోగాలు కనుమరుగవుతాయనే విషయంపై నెలల తరబడి హాట్ డిబేట్ సాగుతుండగా దీనిపై టెక్ నిపుణుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏఐతో ఉత్పాదకత పెరుగుతుందని కొందరు చెబుతుండగా, మరికొందరు టెక్ దిగ్గజాలు ఏఐతో కొలువుల కోత తప్పదని తేల్చిచెబుతున్నారు. ఈ విషయం ఎలా ఉన్నా మనుషులు పనిచేసే తీరుపై మాత్రం ఏఐ తనదైన ముద్ర వేస్తుందనేది సుస్పష్టం. ఇక ఏఐ మనుషుల పనులను సులభతరం చేస్తుందని పని గంటలను కూడా తగ్గిస్తుందని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ పేర్కొన్నారు. %లేటెస్ట్ టెక్నాలజీతో వారానికి మూడు పనిదినాల విధానం అందుబాటులోకి రావడం స్వాగతించదగిన పరిణామమని చెప్పుకొచ్చారు. మైక్రోసాఫ్ట్ ఏఐ ప్రాజెక్టులకు సారథ్యం వహిస్తున్న బిల్‌గేట్స్ ఏఐతో సమూల మార్పులు రానున్నాయని అన్నారు. పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ఏఐతో చోటుచేసుకునే మార్పులపై గేట్స్ తన అభిప్రాయాలను పంచుకున్నారు.కార్పొరేట్ ప్రపంచంలో ఏఐ కీలక మార్పులకు దారితీస్తుందని అన్నారు. వారానికి మూడు పనిదినాల విధానం అందుబాటులోకి రానుందని చెప్పారు. దశాబ్దాలుగా అనుసరిస్తున్న వారానికి ఐదు పనిదినాల పద్ధతికి ఏఐతో స్వస్తిపలుకుతారని అంచనా వేశారు. వారానికి మూడు రోజులు మాత్రమే పనిచేసే సమాజంలోకి మనం మారితే అది ఆమోదయోగ్యమేనని బిల్ గేట్స్ పేర్కొన్నారు.

యూకే ఫ్యామిలీ స్పాన్సర్ వీసా మరింత కఠినతరం..

వలసలను అడ్డుకునేందుకు యూకే ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు కుటుంబ వీసా నిబంధనలను మరింత కఠినతరం చేసింది. యూకేకు వచ్చే వారికి ఫ్యామిలీ వీసా ను స్పాన్సర్ చేసే బ్రిటన్ పౌరులు, నివాసితులపై కనిష్ఠ ఆదాయ పరిమితిని భారీ స్థాయిలో పెంచేసింది. %బ్రిటిష్ పౌరులు, శాశ్వత నివాసితులు తమ బంధువులను కుటుంబ వీసాపై తీసుకురావాలనుకుంటే అందుకు కనీస వార్షిక వేతన పరిమితిని ఏకంగా 55 శాతానికి పెంచింది. ప్రస్తుత ఆదాయ పరిమితి 18,600 పౌండ్లుగా ఉండగా దానిని 29,000 పౌండ్లకు చేర్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సవరణ తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించింది. అంతేకాదు, వచ్చే ఏడాది నుంచి వృత్తి నిపుణుల వీసా నిబంధనలతో సమానంగా కుటుంబ వీసాల కోసం వేతన పరిమితిని 38,700 పౌండ్లకు పెంచనున్నట్లు సునాక్ ప్రభుత్వం వెల్లడించింది.కాగా, ఉపాధి వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ గతేడాది డిసెంబర్‌లోనే యూకే ప్రభుత్వం హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఓ బిల్లును ప్రవేశపెట్టింది. కుటుంబ వీసా కోసం వేతన పరిమితి 38,700 పౌండ్లకు పెంచాలని నిర్ణయించింది. అయితే, దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తడంతో వెనక్కి తగ్గింది. రెండు దశల్లో ఈ పెంపును అమలు చేస్తామని ప్రకటించింది.

కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు నమ్మకం పోయింది: ఎమ్మెల్యే పల్లా

హైదరాబాద్: పండించిన పంటకు గిట్టుబాట ధర రాకపోవడంతో దురదృష్టకరమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి (%ఘశ్రీశ్రీఘ్ర =ుయవంష్ఠఘతీ =వఽఽఎ%) అన్నారు. సీఎం ఆదేశించినా క్వింటాల్‌కు రూ.30 మాత్రమే పెంచారని విమర్శించారు. ఒకటింటికి ప్రకటించాల్సిన ధరను ఐదింటికి ప్రకటించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు అన్యాయం జరిగిందని అధికారులు ఒప్పుకున్నారని చెప్పారు. వడ్లలో తేమ శాతంతో సంబంధం లేకుండా తక్కువ ధర ఇచ్చారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలు గంద్ర వెంకట రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. జనగామలో 193 కొనుగోలు కేంద్రాలు పెట్టారని, అందులో ఒక్కటి కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని విమర్శించారు. %ఎన్నికల ముందు ధాన్యం క్వింటాకు రూ.2500లకు కొంటామని రేవంత్ రెడ్డి చెప్పారని, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కనీస మద్దతు ధరకంటే రూ.700 తక్కువకు వడ్లు కొంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను మంత్రులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని మంత్రులు అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు నమ్మకం పోయిందని చెప్పారు.

రైతుబంధు, రుణమాఫీ ఇవ్వలేదు కాబట్టే రైతులు ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస మద్దతు ధరకు ధాన్యం మొత్తం కొనాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని, ధాన్యం క్వింటాకు రూ.2200 చెల్లించాలని, రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు.బీఆర్ఎస్ హయాంలో ప్రతి గింజా కొన్నామని, మద్దతు ధర ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత వల్ల వేల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయాయని విమర్శించారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు నష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

బెంగళూరు కేఫ్‌లో పేలుడు కేసు.. ఎన్ఐఏ అదుపులో ఇద్దరు కీలక నిందితులు

బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో మరో ఇద్దరు కీలక నిందితులను జాతీయ దర్యాప్తు సంస్థ తాజాగా అరెస్ట్ చేసింది. బెంగాల్‌కు చెందిన ముసావీర్ షాజీబ్ హుస్సేన్, అబ్దుల్ మాథీన్ అమ్మద్ తాహోల సమాచారం తెలిపితే ఒక్కొక్కరిపై రూ.10లక్షల వంతున రూ.20 లక్షలను బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపింది. కేఫ్‌లో ముసావీర్ హుస్సేన్ షాజీబ్ ఐఈడీని అమర్చాడని పేర్కొంది. వీరి సమాచారం తెలిసిన వారు 080-29510900 ఫోన్ నంబర్‌కు కానీ, ఈ-మెయిల్‌కు సమాచారం ఇవ్వాలని కోరింది. బెంగళూరులోని ప్రముఖ రెస్టారెంట్ రామేశ్వరం కేఫ్‌లో మార్చి 1 శుక్రవారం బాంబ్ బ్లాస్ట్ (%దీశీఎఎ దీశ్రీఖర్%) ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుడులో మొత్తం 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో మాస్క్, క్యాప్ ధరించిన ఓ వ్యక్తి బస్సులో ప్రయాణించి కేఫ్‌కు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com